




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 సంచిక : 54 ది. 25-04-2025 విజయవాడ శుక్రవారం పేజీలు : 8 వెల : రూ. 1/-


## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌కుమార్‌పై ఆర్టికల్స్ ఆఫ్ ఛార్జ్ నమోదు

**అమరావతి:ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌కుమార్‌పై ఆర్టికల్స్ ఆఫ్ ఛార్జ్ నమోదైంది. సర్వీసు నిబంధనల ఉల్లంఘన, వివిధ అభియోగాలతో ఆర్టికల్స్ ఆఫ్ ఛార్జ్‌ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. సీఐడీ చీఫ్‌గా, అగ్నిమాపకశాఖ డీజీగా నిబంధనలు ఉల్లంఘించారని తేలడంతో ప్రభుత్వం ఆయనపై చర్యలు తీసుకుంది. ప్రభుత్వానికి తెలియకుండా పలుమార్లు సునీల్ విదేశీ పర్యటనలకు వెళ్లినట్లు విచారణలో తేలింది. 2022లో జార్జియా పర్యటనకు అనుమతి తీసుకొని యూఏఈకి, మరోసారి అనుమతి లేకుండా స్వీడన్ వెళ్లాడని ప్రభుత్వం పేర్కొంది. వెయిటింగ్‌లో ఉన్నప్పుడూ అనుమతి తీసుకోకుండా అమెరికా వెళ్లాడని మూడో ఛార్జ్ నమోదు చేసింది. మరోవైపు 2019లో అమెరికా వెళ్తానంటూ యూకే వెళ్లినట్లు ఆరో ఆర్టికల్ ఆఫ్ ఛార్జ్, 2021లో ప్రభుత్వానికి తెలియకుండా యూఏఈ వెళ్లినట్లు ఐదో ఛార్జ్ నమోదు చేసింది.

# పీపీపీ విధానంతోనే వేగంగా వృద్ధి

■ స్వర్ణాంధ్ర లక్ష్యాలను చేరేందుకు సులువైన మార్గం ■ మూలధన వ్యయం పెరిగేలా మౌలిక వసతులపై ఖర్చు చేయండి ■ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** పీపీపీ విధానంలో రాష్ట్రంలో అభివృద్ధి ప్రాజెక్టులను పెద్దఎత్తున చేపట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలు సాధించాలన్నా..., రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా రావాలన్నా..., పీపీపీ విధానమే ఉత్తమ మార్గమని చెప్పారు. గతంలో తన పాలనా కాలంలో సంస్కరణలు అమలు చేశామని, అందులో భాగంగా పీపీపీ విధానాన్ని వినియోగించి మంచి ఫలితాలు రాబట్టామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. గురువారం సచివాలయంలో పీపీపీ విధానాన్ని విస్తృతం చేసే అంశాన్ని అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు.

**మౌలికవసతుల ప్రాజెక్టులకు ప్రాధాన్యత :** జిల్లా ఒక యూనిట్‌గా జాతీయ రహదారులను అనుసంధానిస్తూ రహదారులు నిర్మాణం, పోర్టులు, వైద్యరంగం, పర్యాటకం, మౌలిక సదుపాయాల కల్పనలో పీపీపీ విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మొత్తం వ్యయంలో మూలధన వ్యయం వాటా మరింత పెంచేందుకు పీపీపీ విధానం దోహదం చేస్తుందని అన్నారు. రాష్ట్రం నిర్దేశించుకున్న అభివృద్ధి లక్ష్యాలకు పీపీపీ మద్దతుగా నిలుస్తుందన్నారు. భారత ప్రభుత్వం 'ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ డెవలెప్మెంట్ ఫండ్' ద్వారా రాష్ట్రాలను పీపీపీ ప్రణాళికలు రూపొందించుకునేందుకు ప్రోత్సాహిస్తుందని తెలిపారు. పీపీపీ అమలులో భూ కేటాయింపులు, అనుమతుల్లో ఆలస్యం, వివాదాలు పరిష్కరించక పోవడం వంటి సవాళ్లను అధిగమించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



పీపీపీ ఒప్పందాలను గత ప్రభుత్వం గౌరవించకపోవడం, ప్రైవేట్ భాగస్వాములను అభివృద్ధికారకులుగా చూడకపోవడం వల్ల రాష్ట్రానికి తీరని నష్టం కలిగిందన్నారు.

# మే 2వ తేదీన ఖరారైన ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన

■ శరవేగంగా సాగుతున్న పర్యటన ఏర్పాట్లు ■ ప్రధాని సభకు చేరుకునేందుకు 8 మార్గాలు నేడు ఢిల్లీకి ఏపీ సీఎం చంద్రబాబు ■ అమరావతి పర్యటనకు ప్రధాని మోదీకి స్వయంగా ఆహ్వానం ■ ప్రధాని మోదీ పర్యటన నిర్వహణకు మంత్రులతో కమిటీ ■ కమిటీలో లోకేశ్, పయ్యావుల, నారాయణ, సత్యకుమార్, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర



**అమరావతి :ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్ మే 2వ తేదీన ఖరారైంది. ఈ క్రమంలో పర్యటన ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. 15 నిమిషాల పటు రోడ్డుషో, గంట పాటు సాగే ఈ పర్యటనకు అమరావతి చరిత్ర తెలిపే పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. ప్రధాని సభకు చేరుకునేందుకు దాదాపు 8 మార్గాలను గుర్తించారు. దాదాపు లక్ష కోట్ల రూపాయలు విలువ చేసే ప్రాజెక్టు పనులకు మోదీ శంకుస్థాపన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా రాజధాని పనుల పునర్నిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఈ క్రమంలో అమరావతి పర్యటనకు ప్రధానిని ఆహ్వానించేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం ఢిల్లీ వెళ్లనున్నారు.పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన : మే 2న మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి ప్రధాని చేరుకుని హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతిలోని హెలిప్యాడ్‌కి వస్తారు. అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.1 కి.మీ. మేర 15 నిమిషాలపాటు రోడ్డు షోలో పాల్గొంటారు. 3.45 గంటల నుంచి 4 గంటల వరకు అమరావతి పెవిలియన్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సభ జరుగుతుంది. అనంతరం అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. సభ అనంతరం అక్కడి నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని 5.20కి గన్నవరం నుంచి ఢిల్లీకి వెళతారు.

**3 వేదికలు సిద్ధం:** ప్రధాని సభ కోసం 3 వేదికలు సిద్ధం చేస్తున్నారు. ప్రధాన వేదికపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా మొత్తం 20 మంది ఆసీనులవుతారు. మిగతా వీవీఐపీల కోసం మరో వేదిక ఏర్పాటు చేశారు. దానిపై 100 మంది ఉంటారు. వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఒక వేదిక ఉంటుంది. అమరావతి చరిత్ర, సాంస్కృతిక ప్రాధాన్యం, నిర్మాణ ప్రణాళిక, భవిష్యత్ కార్యాచరణ, భూసమీకరణ విధానం వంటి అంశాల్ని ప్రధానికి వివరించేందుకు ప్రధాన వేదికకు వెనకవైపు అమరావతి పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నారు.సభకు చేరుకునేందుకు 8 మార్గాలు: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇటు విజయవాడ, అటు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, సత్తెనపల్లి మీదుగా ప్రధాని సభకు చేరుకునేందుకు 8 మార్గాలను గుర్తించారు. మొత్తం 9 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ప్రముఖులు ప్రకాశం బ్యారేజీ, ఉండవల్లి, రాజధానిలోని సీడ్‌యాక్సెస్ రోడ్డు, ఎన్10 రహదారుల మీదుగా వేదిక వద్దకు చేరుకుంటారు. హైదరాబాద్, ఏలూరు, విజయవాడ నుంచి వచ్చేవారు జాతీయ రహదారి బైపాస్ బ్రిడ్జి మీదుగా రాజధానిలోకి ప్రవేశించి ఇ8, ఎన్8 రహదారుల ద్వారా వద్దకు చేరతారు. విజయవాడ నుంచి కనకదుర్గ వారధి, తాడేపల్లి మీదుగా వచ్చేవారు భారతమాత విగ్రహం, ఉండవల్లి సెంటర్, కృష్ణాయపాలెం మీదుగా ఈ8, ఎన్9 రహదారుల్లోకి ప్రవేశించి వేదిక వద్దకు చేరతారు. గుంటూరు, తెనాలి, మంగళగిరి, ఎర్రబాలెం, కృష్ణాయపాలెం మీదుగా వచ్చేవారు ఇ8, ఎన్9 రహదారుల్లోకి ప్రవేశించి వేదిక వద్దకు చేరతారు. కాజా టోల్‌ప్లాజా సమీపంలోని మురుగన్ హోటల్ వద్ద ఎన్‌హెచ్-16 సర్వీసు రోడ్డులోంచి, ఎన్‌హెచ్ బైపాస్ జంక్షన్, నిడమర్రు, కురగల్లు మీదుగా ఎన్9 రహదారిలోకి ప్రవేశిస్తారు. గుంటూరు అమరావతి రోడ్డు, ఐఆర్ఆర్ జంక్షన్, గోరంట్ల, లామ్-తాడికొండ క్రాస్‌రోడ్లు, పెదపరిమి మీదుగా వచ్చేవారు ఇ6, ఎన్11, ఇ8, ఎన్10 రహదారుల ద్వారా వేదిక వద్దకు చేరతారు. నరసరావుపేట, సత్తెనపల్లి, అమరావతి, గుంటూరు, పెదమద్దూరు, వైకుంఠపురం, హరిశ్చంద్రపురం, దొండపాడు మీదుగా వచ్చేవారు ఇ3, ఎన్11, ఇ8 రహదారుల ద్వారా వేదిక వద్దకు చేరతారు.

**నాలుగు హెలీప్యాడ్లు :** పీఎం మోదీతో పాటు ప్రముఖుల కోసం 4 హెలీప్యాడ్లు అవసరం కాగా, సచివాలయం ఎదుట ఇప్పటికే మూడు హెలీప్యాడ్లు ఉన్నాయి. వీటికి అదనంగా మరొకటి రెడీ చేస్తున్నారు. హెలీప్యాడ్ నుంచి వేదిక వరకు ఇరు వైపులా రైతులు, మహిళలు నిలబడి పీఎం మోదీకి పూలు చల్లుతూ స్వాగతం పలకనున్నారు.

**ఆరుగురు మంత్రులతో నిర్వహణ కమిటీ :** రాజధాని పనుల శంకుస్థాపన కోసం మే 2వ తేదీన ప్రధాని పర్యటన కోసం మంత్రులతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి కొల్లు రవీంద్రలతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటైంది. ప్రధాని పర్యటన కోసం నోడల్ అధికారిగా జి.వీరపాండియన్?ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రధాని పర్యటన ఏర్పాట్లతో పాటు నిర్మాణ పనుల శంకుస్థాపన, పెట్టుబడుల ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఆర్గనైజింగ్ కమిటీ పర్యవేక్షించనుంది.

# 'ప్రపంచానికి దారిచూపేలా భారత్ సమ్మిట్ 2025'

■ హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లోని నోవాటెల్ హోటల్‌లో 25, 26 తేదీల్లో భారత్ సదస్సు ■ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహణ ■ 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు ■ రాహుల్‌గాంధీ, ఖర్గే కీలకోపన్యాసం ■ నేడు హైదరాబాద్ డిక్లరేషన్ ఆవిష్కరణ

**హైదరాబాద్ :ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 25, 26 తేదీల్లో 'భారత్ సదస్సు-2025' నిర్వహించనుంది. ఈ సదస్సులో 100కు పైగా దేశాల నుండి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు భారత్ సమ్మిట్ 2025. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 25, 26 తేదీల్లో'భారత్ సదస్సు-2025' నిర్వహించనుంది. ఈ సమ్మిట్ లో ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. అంతేకాక 100కు పైగా ప్రగతిశీల రాజకీయ పార్టీలు, 40 నుంచి 50 మంది వరకు మంత్రులు, మరో 50 మంది వరకు ఎంపీలు, సెనేటర్లు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. అయితే తాజాగా భారత్ సమ్మిట్ 2025 కు తగిన ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించిన వీడియోను తన అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం పోస్ట్ చేసింది. ప్రపంచానికి దారి చూపేలా భారత్ సమ్మిట్ 2025 అని క్యాప్షన్ ఇచ్చింది. ఇక హైదరాబాద్ వేదికగా నిర్వహించబోయే భారత్ సమ్మిట్ 2025 అనేది చరిత్రలో నిలిచిపోతుందని తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని భట్టి అన్నారు. సమ్మిట్ నిర్ణయాలను తెలంగాణలో అమలు చేస్తామని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేస్తామని తెలిపారు.

**హైదరాబాద్ డిక్లరేషన్ ఆవిష్కరణ** : సదస్సులో అంతర్జాతీయ న్యాయం, సమానత్వం, ప్రగతిశీల సహకారం వంటి అంశాలపై ఉన్నత స్థాయి ద్వైపాక్షిక, సైద్ధాంతిక చర్చలు జరుగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు ప్యానెల్ డిస్కషన్స్ ఉంటాయి. 25న 'హైదరబాద్ డిక్లరేషన్'ను ఆవిష్కరించనున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలకోపన్యాసం చేయనున్నారు. ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ప్రసంగిస్తారు. అర్జెంటీనా విదేశాంగ మాజీ మంత్రి జోర్జ్ టయానా, కొలంబియా కార్మిక శాఖ మాజీ మంత్రి, సెనేటర్ క్లారా లోపెజ్ ఓబ్రెగాన్, స్వీడన్ విదేశాంగ మాజీ మంత్రి అన్ లిండె, క్యూబా కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ వ్యవహారాల హెడ్ ఎమిలియో లొజాడా, మలేషియా న్యాయ శాఖ మంత్రి ఎం.కుల సేగరన్‌లతో పాటు దేశంలోని ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు దిగ్విజయ్ సింగ్, పవన్ ఖేరా, సుప్రియా శ్రీనాటె, సల్మాన్ ఖుర్షీద్, జ్యోతిమణి తదితరులు సదస్సుకు హాజరు కానున్నారు.

**తొలిసారిగా సదస్సు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 140 సంవత్సరాలు కావడం, అలీన ఉద్యమానికి బీజాలు వేసిన బాండుంగ్ సదస్సు 70వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు రోజుల భారత్ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచంలో భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, ప్రజాస్వామికంగా పెను మార్పులు సంభవిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వం తొలిసారిగా ఈ సదస్సును నిర్వహిస్తుందన్నారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ స్వప్నమైన 'న్యాయ్'ను ప్రతిబింబించేలా ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై చర్చలు ఉంటాయని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించిన 'తెలంగాణ రైజింగ్ పై కూడా చర్చిస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడంపై అంతర్జాతీయ ఇన్వెస్టర్లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివరిస్తామని తెలిపారు.

# జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రదాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ




**మైలవరం:ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** జమ్మూ కాశ్మీర్ లోని పహల్ గామ్ లో ఉగ్రదాడులను ఖండిస్తూ స్థానిక భారతీయ జనతా పార్టీ (బిజెపి)నాయకుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి మైలవరం పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.వినాయకుని గుడి వద్ద నుంచి నారాయణ థియేటర్ వరకు ఈ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకు లు వెంకటేశ్వరరావు, మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ, ఎన్డీఏ కూటమి నాయకులు లంక లితీష్,చారుగుండ్ల ప్రాసద్,మల్లెల రాధాకృష్ణ హిందు బంధువులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడులను ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన

## పాల్గొన్న ఎం ఎల్ ఎకాగిత కృష్ణ ప్రసాద్



**పెడన ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి )** జమ్ము కాశ్మీర్ లోని పెహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తీవ్రంగా ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. బంటుమిల్లి లోని లక్ష్మీపురం సెంటర్లో గురువారం సాయంత్రం నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ ఆటవిక చర్యకు బాధ్యులైన వారిని భారత ప్రభుత్వం తగు విధంగా శిక్షించి వారి కుటుంబ సభ్యులకు తగు న్యాయం జరుగువిధంగా స్పందించాలని .... సాధారణ పౌరులు అయినప్పటికీ... దేశం కోసం ప్రాణం విడిచిన వారి మరణం ..త్యాగం ఊరకే పోకూడదని వారి మరణాలకు తగు విధంగా సంస్కరణలు చేసి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలపడం అవశ్యం అని ... వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని గాయ పడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్.

# సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఖమ్మం జిల్లాలోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు 67 టీఎంసీలు కేటాయిస్తూ కేంద్రం అధికారికంగా నిర్ణయం తీసుకుందని, దాంతోపాటు సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు మంజూరు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం ఈమెరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం ద్వారా ఖమ్మం జిల్లాలోని వేల ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ కార్యక్రమాన్ని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కేంద్రానికి స్పష్టమైన సమాచారం ఇప్పించి, వారిని ఒప్పించి అధికారిక అనుమతులు సాధించారని ప్రకటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి ఉత్తం ను అభినందించారు. మంత్రి ఉత్తం ప్రయత్నం ద్వారా భవిష్యత్తులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున బీడు భూములు సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది అని డిప్యూటీ సీఎం తెలిపారు. దశాబ్దాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం మూలంగా అధికారిక అనుమతులు సాధించడం అభినందనీయం అన్నారు.

# కందులపాడు ఎఫ్ఏ పద్మ కు బెస్ట్ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డు

## మంగళగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పద్మ



**జి.కొండూరు ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం కందులపాడు గ్రామం ఎఫ్ఏ కంచర్ల పద్మ రాష్ట్రస్థాయి లో బెస్ట్ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డు కు ఎంపిక అయ్యారు.జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరిలోని సికె కన్వెన్షన్ హాల్లో గురువారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం కె. పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పద్మ అవార్డు అందుకు న్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ (ఐఏఎస్),పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ (ఐఏఎస్), మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్టేట్ డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్ ( ఐఎఫ్ఎస్), ఇతర రాష్ట్ర స్థాయి అధికారులు పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ అందాల పోటీలకు ప్రజా సంఘాల వ్యతిరేక ఐక్య వేదిక....



**జవహర్ నగర్, ఏప్రిల్ 24:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి ప్రగతి నగర్ లోమిస్ వరల్డ్ అందాల పోటీలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు లక్ష్మీ బాయి,పుణ్యవతి అధ్యక్షత వహించగా.. వక్తలుగా చైతన్య మహిళా సంఘం జయ,అల్లూరి సావిత్రి,పీఓడబ్ల్యు అధ్యక్షులు అనసూయ,స్వరూప,ఐద్వా యమ్. వినోద,విజయ లక్ష్మీ,గిరిజ,శారద,ఎన్ ఎఫ్ వి డబ్ల్యు,డిఎస్ఎస్ యదిలక్ష్మీ,పి ఓ డబ్ల్యుజిల్లా నాయకులు ఉమా,జయ,కనకక్క తదితరులు పాల్గొన్నారు.ఈ సదస్సును ఉద్దేశించి వీరు మాట్లాదుతూ72 వ మిస్ వరల్డ్ అందాల పోటీలు హైదరాబాద్ లో జరపడానికి నిర్ణయించడం ఈ రాష్ట్ర మహిళలకు ఎంత మాత్రం అంగీకారం కాదని,సామాన్య ప్రజానికానికి తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఎంత మాత్రం ఉపయోగ పడని ఈ అందాల పోటీలపై ప్రభుత్వం కోట్లరూపాయలను ఖర్చు చేయడం ప్రజాధనాన్ని దుర్వినియోగ పరచడమే అవుతుంది.అంగన్ వాడి టీచర్లకు,ఆశవర్కర్లు కు నెల జీతాలు ఇవ్వడానికి,పంటలు ఎండి పోయి గుండెలు మండుతున్న రైతులకు రైతుబందు,నష్ట పరిహారం ఇవ్వడానికి సర్కార్ బడులలో మంచినీళ్ళ టాయిలెట్లు కల్పించలేని,అత్యాచారాలకు గురైన బాలికలకు మహిళలకు ఎక్స్ గ్రేషియా ఇవ్వడానికి ఖాజానలో డబ్బులు లేవని చెబుతున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం.కార్పొరేట్ కంపెనీల,సౌందర్య ఉత్పత్తి దారుల ప్రయోజనాలకు ఉపయోగపడే ఈ అందాల పోటీలను నిర్వహించడం సిగ్గు చేటని అన్నారు.మహిళల మనో భావాలను దెబ్బతీసే మహిళల ఆత్మగౌరవాన్ని భంగం కలిగించే అందాల పోటీలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఎం పి ఏ ద్వితీయ సంవత్సరం ప్రాయోగిక పరీక్షలు.



**అవనిగడ్డ : ఏప్రియల్ 24(వార్తాప్రభ ప్రతినిధి )**పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళా పీఠం కూచిపూడిలో ఎంపీఏ ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ ప్రాయోగిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.గురు శు క్రవారాలలో ఉదయం మధ్యాహ్నం జరగనున్న ఈ పరీక్షల్లో తొలి రోజు ఉదయం కలాపములు అంశంపై ప్రాయోగిక పరీక్షమరియు సాయంత్రం యక్షగానం అంశంపై ప్రాయోగిక పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలకు పరీక్షకులు గా ఉదయం నాట్యాచార్య హరి రామమూర్తి వ్యవహరించగా సాయంత్రం యక్షగాన పరీక్షకు నాట్యాచార్య పసుమర్తి రత్తయ్య శర్మ వ్యవహరించనున్నారు.ఈ పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్ గా డాక్టర్ చింతా రవి బాలక్రిష్ణ, నట్టువాంగం పై డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు,గాత్రంపై వేదాంతం వెంకట దుర్గా భవాని, మృదంగంపై పసుమర్తి హరనాథ శాస్త్రి సహకరించారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్.


.. రూ. 1000 జరిమానా విధించిన బంటుమిల్లి తహసిల్దార్....



**కృత్తివెన్ను ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లి గ్రామం నుంచి బంటుమిల్లిలోకి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ ను గుర్తించి, బంటుమిల్లి జూనియర్ కాలేజీ వద్ద రెవెన్యూ ఇన్స్పెక్టర్ బత్తుల శివశంకర్ మరియు పెందూరు విఆర్ఓ సుదర్శన్ ఆ ట్రాక్టర్ ను సీజ్ చేసి తాసిల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగింది. బంటుమిల్లి తాసిల్దార్ కాగిత పూర్ణచంద్రరావు, ట్రాక్టర్ కు వెయ్యి రూపాయల జరిమానా విధించారు.. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడా కూడా చెరువులకు గానీ మట్టి తోలకాలకు గాని అనుమతులు లేవని, నిబంధనలను అతిక్రమించి, ఎవరైనా మట్టి తోలకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు....

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు.

*తహసిల్దార్ కే జి ఎన్ సోమేశ్వరరావు*



కృత్తివెన్ను, **ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)** భూ సమస్యల సత్వర మే వ రిష్క రించే ందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామసభలు నిర్వహి స్తున్నట్లు కృత్తివెన్ను తాసిల్దార్ కే జీఎన్ సోమేశ్వరరావు అన్నారు. గ్రామసభలు ఫేస్ టు లో భాగంగా కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామంలో గురువారం నాడు గ్రామసభ నిర్వహించారు. ఈ సదస్సులో తహసిల్దార్ కే జి ఎన్ సోమేశ్వరరావు తో పాటు, డిప్యూటీ తాసిల్దార్ శశి కుమార్, ఆర్ ఐ మాధవి, సర్వేయర్ శ్రీనివాస్, సర్పంచ్ పులగం సుబ్రహ్మణ్యం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు....

# మేము ఊరోళ్లం... మాకు గ్రామపంచాయతీనే కావాలి!!

● "రామగుండం మున్సిపల్ కార్పొరేషన్"లో లింగాపూర్ విలీనం ఒప్పుకోము ● ఉపాధి కూలీ పని చేసి బతికేటోళ్ల పొట్ట కొట్టవద్దు ● ఉపాధి కోల్పోతాం.. అన్ని పన్నులు పెరుగుతాయి ● విలీన ప్రక్రియ జీవో తక్షణమే వెనక్కి తీసుకోవాలి ● బీఆర్ఎస్ నాయకులు నిమ్మరాజుల రవి



**పెద్దపల్లి/ రామగుండం: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**మేము ఊరోళ్లం... మాకు గ్రామపంచాయతీనే కావాలి అంటూ గురువారం లింగాపూర్ గ్రామ ప్రజలు, ఉపాధి హామీ పథకం కూలీలు రోడ్డెక్కి నిరసన తెలియజేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో లింగాపూర్ గ్రామం మిలీనం చేయడం పట్ల తీవ్ర అసంతృప్తిని నిరసనను వ్యక్తం చేశారు బీఆర్ఎస్ నాయకులు నిమ్మరాజుల రవి. లింగాపూర్ కూలీల నిరసనకు తన పూర్తి మద్దతు తెలియజేస్తూ మీడియాతో మాట్లాడారు. ఉపాధి కూలీ పని చేసి బతికేటోళ్ల పొట్ట కొట్టవద్దు అని అన్నారు. ఉపాధి కోల్పోతాం.. అన్ని పన్నులు పెరుగుతాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం ఎమ్మెల్యే తక్షణమే స్పందించి లింగాపూర్ గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ప్రభుత్వం ఆ యొక్క విలీన జీవోను తక్షణమే వెనక్కి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

# నిరుపేదల సేవకై పరితపిస్తున్న "విహెచ్ఆర్" గుండె!!

● నిరుపేద యువతి షాధీకి 10వేలు అందజేత ● కులం, మతం, జాతి తారతమ్యాలు లేకుండా సమాజ సేవ ● ప్రజా సేవకై పుట్టిన విహెచ్ఆర్ అసలైన నాయకుడు ● రామగుండం మాజీ కో ఆప్షన్ నెంబర్ తస్లీం భాను జహీద్ పాష



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**"విహెచ్ఆర్" గుండె నిరుపేదల సేవకై పరితపిస్తున్నదని అలాగే స్వచ్ఛంద సేవలు రోజురోజుకు కులం, మతం, జాతి తారతమ్యాలు లేకుండా విస్తరించడం శుభ పరిణామమని రామగుండం మాజీ కో ఆప్షన్ మెంబర్ తస్లీం భాను జహీద్ పాష కొనియాడారు. ఈ మేరకు గురువారం రామగుండం నగర పాలక సంస్థ 47వ డివిజన్ పరిధిలోని నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన అసిఫా వివాహానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000రూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... ప్రజా సేవకై పుట్టిన విహెచ్ఆర్ అసలైన నాయకుడు అని ప్రశంసించారు. ఏమీ ఆశించకుండా ఆపన్న హస్తము అందిస్తున్న వ్యాల్ల హరీష్ రెడ్డి విహెచ్ఆర్ ఫౌండేషన్ స్థాపించి గత ఐదు సంవత్సరాలుగా వందలాది సేవా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు.

## అసెంబ్లీ పరిధి లోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం -ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ)**:గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్ కాలనీ లో గల కుమ్మరి కుంట చెరువు సుందరికరణ లో భాగంగా ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేట్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మొక్కను నాటిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ ప్రశాంత్ హిల్స్ కాలనీ వాసుల కృషి అభినందనియం అని,కాలనీ వాసులు సమిష్టి కృషితో చెరువు ను పరిశుభ్రంగా ఉంచుకోవడం, గేట్ ను ఏర్పాటు చేసుకోవడం గోప్ప విషయం అని,చెరువు లో చెత్త చెదరాం వేయకుండా చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగినది అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని,చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షులు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని,చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.కుమ్మరి చెరువు దశ దిశ మారుస్తామని,ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే నా లక్ష్యం అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్ఠం పరిచేలా పునరుద్ధరణ,మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యుజీడి) నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు,చెరువు కట్ట బలోపేతం,పునరుద్దరణ పనులు,వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అదేవిధంగా చెరువును సుందరవనం గా ,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని,అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.చెరువు ల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగదీష్,శేఖర్ రెడ్డి,ప్రభాకర్,రాజు,పద్మ,అమర్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి....



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24 (వార్తాప్రభ)** : చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన దాదాపు 60 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 21.41 లక్షల రూపాయల విలువగల చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాలు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిరుపేదలకు సీఎం సహాయనిధి ఒక వరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కె. ఎం.గౌరిష్, జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడ్వకేట్ కమలాకర్, సిద్దిక్, కుంట సిద్ధిరాములు, నదీం రాయ్, తెలంగాణ సాయి, ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, కూన వెంకటేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, యేసు, ఇస్మాయిల్, చెట్ల వెంకటేష్, బస్వరాజ్, సదానంద్ చారి, మధు, నార్లకంటి బాలయ్య, ఆంజనేయులు, వెంకటేష్, ప్రసాద్, రంజాన్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టేస్టీ రుచి "ఫన్నెల్ హిల్ క్రీమీ" తోనే ప్రారంభం....



**పేట్ బషీరాబాద్ ఏప్రిల్ 24 (వార్తాప్రభ)** : కొం పల్లిలోని రాయి చందని మాల్ లో నూతనంగా ఏర్పాటుచేసిన "ఫన్నెల్ హిల్ క్రీమీ" ని బిఆర్ఎస్ పార్టీ విప్, స్థానిక ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విప్ గంప గోవర్ధన్ తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్వితీయమైన, టేస్టీ రుచి "ఫన్నెల్ హిల్ క్రీమీ" తోనే ప్రారంభం కావాలని అన్నారు. నేటి యువత ఉద్యోగ అన్వేషణ కాకుండా వ్యాపారం వైపు అడుగులు వేయడం శుభపరిణామం అని అన్నారు. అనంతరం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యఅతిథులను నిర్వాహకులు పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నిర్వాహకులు లోయపల్లి నర్సింగ్ రావు, ధర్మ తేజ, మనీషా, సాయి చరణ్, భవిత్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ రాజు సోలంకి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 24, (వార్తా ప్రభ ప్రతినిధి):** కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షులు రాజు సోలంకి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం వన్ టౌన్ లో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు పాల్గొని పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజు సోలంకి మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సారిపల్లి రాధాకృష్ణ, కోగంటి రామారావు, 37 వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పిళ్ళా సుదర్శన్, తెలుగుదేశం నాయకులు గణపా రాము,ఎం.తిరుమలేష్, పరిసపోగు రాజేష్, పేరాబత్తుల రమణ, నమ్మి భాను ప్రకాష్, కొంపెల్ల శ్రీనివాస్, ఉప్పాడి రాము, కొనికి కొండయ్య, పట్నాల హరిబాబు,కే. శివశర్మ, చిన్న సుబ్బయ్య, ఆర్. మాధవ,సుకాసి సరిత, నంద కుమారి,మెండి జ్యోతి, లక్కు శాంతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ అయిన రాజీ లేదంటున్న నాయక్!!

● నిరుపేద యువతీ వివాహానికి 10వేలు అందజేత
● ఊపిరి ఉన్నంతకాలం ప్రజాసేవ ఆగదు
● బామ్లా నాయక్ తండ మాజీ సర్పంచ్ రాజు నాయక్



**పెద్దపల్లి/ పాలకుర్తి: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**మాజీ అయిన రాజీ లేదంటున్న నాయక్ సహాయ సేవా కార్యక్రమాల పట్ల ప్రశంసల జల్లు కురుస్తున్నది. తాజాగా గురువారం బామ్లా నాయక్ తండ ప్రాంతానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఆ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ.... .ఊపిరి ఉన్నంతకాలం ప్రజాసేవ ఆగదు అని తండా ప్రజల సాక్షిగా తెలిపారు. తన మాటలపై, చేతలపై ప్రత్యక్ష ప్రజలు అందిస్తూ చప్పట్లతో అతన్ని అభినందించడం కొస మెరుపు.


## జి.కొండూరులో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



**జి.కొండూరు: ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మండల ఈ ఓ పి ఆర్ అండ్ ఆర్ డి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ మండల అరుణ అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం సర్పంచ్ అరుణ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఈఓపిఆర్ అండ్ ఆర్ డి మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు విశేష అధికారాలు కల్పించడం జరిగిందని తెలిపారు.మహిళలకు 33 శాతం పైగా పంచాయతీల్లో ప్రాతినిధ్యం కల్పించి చట్టసభల్లో ఆమోదింపజేసి 1993 ఏప్రిల్ 23న రాష్ట్రపతి చేత ఆమోదింపబడిన సందర్భంగా మన్మోహన్ సింగ్ ప్రతి ఏటా ఏప్రిల్ 24 ను దేశవ్యాప్తంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని జరుపుకునేలా అధికారికంగా ప్రకటించడం జరిగిందని వెల్లడించా రు.మన దేశంలో స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీ రాజ్ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయనీ, గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడంలో, సామాజిక సాధికారతలో వీటి పాత్రను ప్రజలకు తెలియజే యడం ఈ రోజు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.


చెర్వు మాధవరంలో కార్డెన్ అండ్ సెర్చ్

## గ్రామంలో తనిఖీ లు నిర్వహించిన పోలీస్ బృందాలు



**జి.కొండూరు ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)**:కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం లోని చెర్వు మాధవరం గ్రామంలో గురువారం పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి ఉదయం 6 గంటల నుంచి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మైలవరం ఏసీపీ వై. ప్రసాద రావు ఆధ్వర్యంలో మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. చంద్రశేఖర్ పర్యవేక్షణలో జి.కొండూరు ఎస్సై కె. సతీష్ కుమార్, మైలవరం ఎస్సై కె. సుధాకర్, రెడ్డిగూడెం ఎస్సై బి. మోహన్ రావు తమ సిబ్బందితో కలిసి కార్డెన్ అండ్ సెర్చ్ లో పాల్గొన్నారు.ఈ తనిఖీలలో గ్రామంలో చెడు నడవడిక కలిగిన వ్యక్తులను గుర్తించడం,వాహనాలను తనిఖీ చేయడం జరిగింది.సరైన రికార్డులు లేని 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.గ్రామంలో అనుమానాస్పద వ్యక్తు లు, నిషేధిత పదార్థాలు, దొంగిలించిన వస్తువుల కోసం సుదీర్ఘంగా సర్చ్ చేశారు.ఈ సందర్భంగా జి.కొండూరు ఎస్సై మండల ప్రజలకు కొన్ని చూచనలు చేశారు.ఎవరికైనా వాహనాలు ఉంటే, అవి సరైన రిజిస్ట్రేషన్ మరియు పత్రాలతో ఉండాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే గ్రామాల లో చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టంచేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి,ఏప్రిల్ 24(వార్తాప్రభ)** :కూకట్ డివిజన సీనియర్ బిజెపి నాయకులు పర్వతాలు యాదవ్ కుమారుని రిసెప్షన్ అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం పాపారాయుడు నగర్ అశోక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ వేడుకకు స్థానిక నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ పార్ట్ 121డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్,పవన్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్,పంకజ్ బంధుమిత్రు,కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# గుడివాడ టౌన్ ఫస్ట్ మాంటిస్సోరి విద్యార్థిని శారద వీణ




**గుడివాడ :ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులు గాను అత్యధికంగా 585 మార్కులు తెచ్చుకుని గుడివాడ మండలం మొదటి స్థానం (ఫస్ట్) గా నిలిచిన మాంటిస్సోరి విద్యార్థిని చామర్తి శారద వీణ. ఈ సందర్భంగా మాంటిస్సోరి పాఠశాల ప్రెసిడెంట్ శ్రీమతి వి. లక్ష్మీ, కరస్పాండెంట్ పి.వి.వి. రమా దుర్గ, కార్యవర్గ సభ్యులు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల స్థాయిలో ద్వితీయ స్థానంలో 581 మార్కులతో కె. శ్రీలక్ష్మి మరియు డి. మోహన్ రావు నిలిచారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జి.పద్మావతి మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక శుభాశీస్సులు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గుడివాడ వాకర్స్ వారి ఆధ్వర్యంలోఉచిత కూలింగ్, మినరల్ చలివేంద్రం



**గుడివాడ :ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)**గురువారం ఉదయం స్థానిక రైల్వే స్టేషన్లో ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎం.సి.హెచ్. నారాయణ రెడ్డి మామ మునగాల తిరుపతి రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత కూలింగ్ మరియు మినిరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జూన్ నెల వరకూ కొనసాగతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, చలువాది వెంకట మోహన్ రావు, బొగ్గవరపు తిరుపతయ్య, మల్లిక్, వీర శేఖర్, నారాయణ రెడ్డి, కృష్ణమోహన్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని నిరోధించాలి..




**గుడివాడ :ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** జమ్మూ కాశ్మీర్ పహల్గాన్ లో పర్యాటకులు పై ఉగ్రవాద ముష్కరుల దాడి చాలా దురదృష్టకరమైన సంఘటన దీనిని తీవ్రంగా ఖండిస్తూ దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాశ్మీర్ సుందర ప్రదేశమని, దాన్ని దెబ్బతీయడానికి ఉగ్రవాదులు ఈ కుట్ర చేశారనీ పేర్కొన్నారు. ఇలాంటి ఉగ్రవాద చర్యల వల్ల దేశ సమగ్రతను దెబ్బతీయాలని చూస్తున్నారు. పథకం ప్రకారమే ఉగ్రవాదులు ఈ దాడికి దిగారన్నారు. ఇలాంటి వారికి తప్పనిసరిగా భారత ప్రభుత్వం బుద్ధి చెబుతుందని ఈ విషయంలో ప్రజలు ఎవరు అధైర పడవద్దు అని నాగరాజు అన్నారు. ముఖ్యంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తేవాల్సిన అవశ్యకత ఏర్పడిందన్నారు. ఉగ్రవాదాన్ని నిరోధించాలని నాగరాజు అన్నారు.

# కర్ణాటకలో విద్యార్థి జంధ్యాన్ని కత్తిరించడం దారుణం.

## మండిపడ్డ నూజివీడు బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు

**నూజివీడు: ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)**కర్ణాటకలో బ్రాహ్మణ విద్యార్థులపై జరిగిన అమానుష చర్యను ఖండిస్తూ నూజివీడులో బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు నిరసన తెలిపారు. భారతదేశంలో పుట్టి, హైందవుడిగా జీవిస్తూ, సనాతన ధర్మం పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా, పరమ పవిత్రమైన యజ్ఞోపవేతాన్ని ఒక విద్యార్థి నుండి తొలగించడం అమానుష చర్య అని మండిపడ్డారు.బ్రాహ్మణత్వానికి చిహ్నంగా భావించే యజ్ఞోపవేతాన్ని మెడలో నుండి కత్తెరతో తొలగించి డస్ట్ బిన్ లో వేయటం హేయమైన చర్య అన్నారు. మహాదేవత గాయత్రీ దేవి యొక్క అనుగ్రహంతో లభించిన జంధ్యాన్ని కత్తిరించడం వల్ల సకల దేవతలను అపహస్యం చేసినట్లే అని బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక బ్రాహ్మణుడి నుండి యజ్ఞోపవేతాన్ని తీసివేయడం అంటే ఆ వ్యక్తి మృతి చెందినట్లేనని, కాబట్టి ఈ విషయాన్ని అత్యంత హేయమైన చర్యగా, బ్రాహ్మణ సమాజాన్ని, హైందవ సనాతన ధర్మాన్ని కించపరచడమే అని అన్నారు. దేశంలో ఏ మతానికి ఉండవలసిన సాంప్రదాయాలు, ఆచారాలు... ఆ మతాలకు ఉన్నాయని, పవిత్రమైన వాటికి భంగం కలిగించడం ఏ మాత్రం సహించదగిన చర్య కాదని మండిపడ్డారు. దేశ హెూం మినిస్టర్ అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సాధించి హైందవ సనాతన ధర్మాన్ని రక్షించాలని కోరారు. అదేవిధంగా కర్ణాటకలోని ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఈ ఘటనకు బదులు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే బ్రాహ్మణ సమాజం ఉద్యమిస్తే తట్టుకునే శక్తి ఎవరికీ ఉండదని.... శ్రీరాముడికి బదులు పరశురాముడు బయటకు వస్తాడని బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు హెచ్చరించారు.

# సుచిత్రకు ఎంపీ సానా సతీష్ అభినందనలు



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):**10వ తరగతి ఫలితాలలో డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి శీలి సుచిత్ర ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో తృతీయ స్థానం సాధించిందిన శీలి సుచిత్రకు ఎంపీ సానా సతీష్ అభినందనలు తెలిపారు.ఈ మేరకు క్యాంపు కార్యాలయం వద్ద సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్,నులుకుర్తి వెంకటేశ్వరరావు,పీఆర్వోమేకా లక్ష్మణమూర్తి, ముత్యాల అనిల్, మాజీ కార్పొరేటర్ దశరథ్ నాగిరెడ్డిబుజ్జి,రామునాయుడు,జిన్నూరి బాబ్జి,దొరబాబు, దుర్గాప్రసాద్, చలపతి,వాసంశెట్టి శివ శంకర్, వాసు, తోట బెనర్జీ తదితరులు పాల్గొన్నారు

# కాశ్మీర్ ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ఏ పి వాసుల కుటుంబాలకు కృష్ణా మిల్క్ యూనియన్ చేయూత

## ఒక్కో కుటుంబానికి రూ 1లక్షా50 వేలు ప్రకటించిన మిల్క్ యూనియన్ పాలక వర్గం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశవ్యాప్తంగా భారతీయులు అయ్యో పాపం అని విచారం వ్యక్తం చేస్తున్న కాశ్మీర్ ఉగ్రవాదులు దుశ్చర్యల్లో నిండు ప్రాణాలు కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తుల కుటుంబాలకు కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు తమ వంతు గా మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత ప్రకటించారు. విశాఖపట్నంకి చెందిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి చంద్ర మౌళి (68),నెల్లూరు జిల్లా కావలి కి చెందిన సోమి శెట్టి మధుసూదనరావు(42) ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృత్యువాత పడిన సంఘటన తెల్సిందే. ఆ రెండు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పాలక వర్గ సభ్యులు గురువారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మూడు లక్షలు ప్రకటించారు.

**కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గం పై అసత్య ప్రచారాలు మానుకోండి**

**చైర్మన్ చలసాని ఆంజనేయులు** కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గం పై అసత్య ప్రచారాలు, కుట్ర పూరిత వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలని చలసాని ఆంజనేయులు అన్నారు. ఇది లక్షా 50 వేల కుటుంబాల సంస్థ అని యూనియన్ ని విచ్ఛిన్నం చేయడానికి సన్నాహాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.సోషల్ మీడియాలో కొన్ని పత్రికల్లో అసత్య ప్రచారాలు మనుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడండి- యార్లగడ్డ




**గన్నవరం : ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు ఆక్రమణల నుండి కాపాడాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు సూచించారు. గురువారం మధ్యాహ్నం మచిలీపట్నంలో జరిగినజిల్లా సమీక్షా మండలి సమావేశం లో ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ వాళ్లను కాపాడలేనప్పుడు అధికారులు ప్రజాప్రతినిధులు ఉండేటని యార్లగడ్డ ప్రశ్నించారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన మన రాష్ట్రంలో రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధ కృషి చేయాలని కోరారు. రైతుల సమస్యలను అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని రైతులను ఎక్కువసార్లు ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవడం వలన ప్రయోజనం లేదన్నారు. ముఖ్యంగా రైతులకు సాగునీరు సకాలంలో అందించడంతోపాటు కాలువ చివరి భూములు కూడా పుష్కలంగా సాగునీరు అందించగలిగితే రైతు ఇబ్బందులు చాలావరకు తొలిగిపోతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ని జిల్లాలో ఒకసారి పరిశీలిస్తే మన జిల్లా నుంచి ఎక్కువ శాతం వలసలు ఉన్నాయని వలసల నివారణకు పారిశ్రామిక అభివృద్దే శరణ్యమన్నారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయగలిగితే మన జిల్లా నుంచి యువత వలసలు ఆగిపోతాయని యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత కుటుంబ ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పెద్దపేట వేస్తుందని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలో జిల్లా అభివృద్ధి పాటుపడిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని మరోసారి కోరారు.

# ఎన్ ఎన్ రెడ్డి టెక్స్‌టైల్స్ వారి ఆధ్వర్యంలో శ్రీవారి చలివేంద్రం నీరే జీవకోటికి ఆధారం

## -బి.సి.నేత భేరి




**హైదరాబాద్, ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)**శేరిలింగంపల్లి, బాపూనగర్ ఎన్.ఎన్.రెడ్డి టెక్స్ టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం "శ్రీవారి చలివేంద్రం" కార్యక్రమం నిర్వహిస్తారు.ఈ చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు ఎన్ ఎన్ రెడ్డి టెక్స్ టైల్స్ ప్రోపరేటర్ కుశల్ సింహారెడ్డి వారి స్టాంప్ మౌలానా, నర్సింగ్ రావు మరియు నేతాజీ నగర్ కాలనీవాసులు కె నరసింహ యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ , సూర్య చంద్ర రెడ్డి మరియు ఎక్సైడ్ బ్యాటరీ సర్వర్ కపిల్ చిట్ఫండ్ గ్రూప్ ఆఫ్ మేనేజర్స్ యాదవ్ రెడ్డి మొర్రి సత్తయ్య, అశోక్, రమేష్, దేవేందర్, కృష్ణ, ఓంకార్, రాఘవేందర్, రాజ్ కుమార్, కిషన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రాణకోటికి నీరే ఆధారం.. నీరు లేనిదే జీవం లేదన్నారు.మంటల మండుతున్న ఎండల్లో బాటసారులకు తాగునీరు అందిస్తున్నటువంటి కుశలసింహారెడ్డి కి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం కలిగి ఉండాలి అని అన్నారు.ప్రతి యేటా ఈ కార్యక్రమం నిర్వహిస్తూ ఎంతో మంది దాహార్తిని తీరుస్తూ వారి నుంచి ఆశీస్సులు అందుకుంటూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించాలని మీకు ఈ అద్భుత కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నందుకుగాను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సకల కోటి జీవులకు ఆహారం వేరు కావచ్చు కానీ దాహానికి మాత్రం నీరు కావాలి. అట్టి నీరును వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదని అన్నారు

# పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం



**కంకిపాడు ఏప్రిల్ 24 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడు ప్రధాన అనుకోని ఉన్న డ్రైనేజీలో చెత్తాచెదారం, మట్టి, ప్లాస్టిక్ తో పూడుకుపోయి డ్రైనేజీపారుదలు లేకపోవడంతో సమస్య గుర్తించిన పంచాయతీ పాలకవర్గం, అధికారులు డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టారు. సర్పంచ్ బాకీ రమణ, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి పూడికతీత పనులు దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు, చిరు వ్యాపారులు డ్రైనేజీలో చెత్త,చెదారం ప్లాస్టిక్ వంటి వ్యర్థాలను డ్రైనేజీల్లో వేయకుండా సహకరించాలని కోరారు. పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త సేకరించే పంచాయతీ సిబ్బందికి వ్యర్థాలను అందజేయాలన్నారూ. డ్రైనేజీ , రోడ్డు మార్జిన్లు ఆక్రమించి ట్రాఫిక్ అంతరాయం కలిగించే వ్యాపారులపై పంచాయతీ అధికారులు చర్యలు చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులి శ్రీను, బాకీ రాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమాయకులపై ఉగ్రవాదుల దాడి హేయం

## - జాతీయ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి కృపావతి



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):** జమ్ము కాశ్మీర్ లో పర్యాటకులు, అమాయక ప్రజలపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని జాతీయ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి చిరివెళ్ల కృపావతి అన్నారు. గురువారం ఆమె ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా దాడులకు తెగబడటం, అమాయక పర్యాటకులను కాల్చి చంపడం దారుణమన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. అమాయకులైన పర్యాటకులను కాల్చి చంపడాన్ని భారతీయులంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఇలాంటి ఉగ్ర మూకలు దేశంలోకి చొరబడకుండా మన దేశ భద్రతా బలగాలు ఏరిపారేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు.

# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం

## కౌలు రైతుల సంఘం



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):**రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో తీవ్రమైన జాప్యం చేస్తుందని, రైతులు 20 రోజుల నుంచి పంట కోసి ఆరబెట్టుకున్నప్పటికీ కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ప్రభుత్వం రంగంలో దిగి ఆరబెట్టిన ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పి.జమలయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యల్లమందారావు, ఎన్టీఆర్ జిల్లా కౌలురైతుల సంఘం అధ్యక్షులు బుడ్డి రమేష్ ,జిల్లా కౌలురైతుల సంఘ నాయకులు నిమ్మగడ్డ వాసు రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడు గ్రామంలో పర్యటించి ధాన్యం అమ్ముకోవడంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. మూలపాడు గ్రామానికి చెందిన 25 మంది రైతులు గత 15 రోజుల నుంచి ధాన్యం ఆరబెట్టుకున్నారు. తేమశాతం17 లోపు ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రం అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనివల్ల ప్రతిరోజు ధాన్యాన్ని ఆరబెట్టడం, కుప్పపోయటం ,పట్టాలు వేయడం, పట్టాల అద్దె ఖర్చులు తడిసి భారమవుతుందన్నారు. కొనుగోలు అధికారులు ఇంతవరకు సంచులు ఇవ్వడంలోను, కాటా వేసే విషయంలో, లారీ పంపటంలోనూ మిల్లులకుతోలే విషయంలో ప్రారంభం నుండి అనేక ఇబ్బందులు పెడుతున్నారనన్నారు. వ్యవసాయ అధికారులు, రోజుల తరబడి మిల్లుల దగ్గర ఉన్న లారీలో ఉన్న ధాన్యాన్ని దించుకోకుండా మిల్లర్లు రైతులతో మాట్లాడి ఫోన్ పేలో డబ్బులు కొడితేనే మీ ధాన్యం దించుకుంటామని చెబుతూ అక్రమంగాలకు, అన్యాయాలకు అవినీతికి పాల్పడుతున్నారని ఇటువంటి వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెడ్డి నాయుడు మిల్లును పెనుగంచిప్రోల్లో ఉన్న రైస్ మిల్లును బ్లాక్ లిస్టు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# సామూహిక శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్



**పెనమలూరు ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)**పోరంకిలోని ద్వారకా రెసిడెన్సీ ఫంక్షన్ హాల్ నందు గురువారం నాడు అనుమోలు ప్రభాకరావు ఆధ్వర్యంలో 30 మంది గర్భిణీస్త్రీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గర్భిణీలుకు చీరలు పండ్లును అందచేసారు. పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బోడె హేమ అనుమోలు లక్ష్మి, అంగన్వాడీ, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల ఆవశ్యకత పై రైతులకు అవగాహన



**చేజర్ల ఏప్రిల్ 24 (వార్తాప్రభ)** వావిలేరు గ్రామంలో గురువారం రైతు సేవా కేంద్రంలో ప్రత్యామ్నాయ పంటలు మరియు భూసార పరీక్షల అవశ్యకత గురించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి సత్యవాణి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ నర్సోజీ రావు పొదలకూరు ఏడిఏ శివ నాయక్ వావిలేరు సర్పంచ్ గోనుగుంట రాంబాబు అలాగే ఏఓ శ్రీదేవి మండల వ్యవసాయ శాఖ అధికారి విఏఏ సుజాత మరియు రైతులు పాల్గొన్నారు.

# నాటుసారా అరికట్టడమే ధ్యేయం

**పెడన ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ గన్నవరం పరిధిలోని బాపులపాడు మండలంలో గల కొయ్యూరు గ్రామంలో గురువారం నాడు నవోదయం 2.0 లో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విజయవాడ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యు సుబ్బారావు ఆధ్వర్యంలో నాటు సారాయి నిర్మూలన దాని వలన కలిగే అనర్థాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు.నాటు సారాయి సేవించడం తయారు చేయడం అమ్మటం చట్ట ప్రకారం నేరమని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొల్లి వీరవెంకట సత్యనారాయణ గ్రామ పెద్ద కొల్లి లక్ష్మి నారాయణ గ్రామ పెద్దలు కొయ్యూరు గ్రామ విఆర్ఓ పంచాయతీ కార్యదర్శి ఆరోగ్య శాఖ సిబ్బంది గన్నవరం ఎక్సైజ్ సిఐ డి సురేఖ ఎస్సై సి హెచ్ అల్లూరయ్య సిబ్బంది పాల్గొన్నారు



## ఏపీ లోకల్ టీవీ డిజిటల్ చానల్స్ నెట్వర్క్ ను ప్రారంభించిన డాక్టర్ సుగుణ రెడ్డి



**కాకినాడ ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ లోకల్ టీవీ డిజిటల్ ఛానల్ నెట్వర్క్ ను. కాకినాడ ఆదిత్య డిగ్రీ కాలేజీ సెక్రెటరీ. డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి గురువారం ఆండ్రాయిడ్ మొబైల్ ద్వారా కాకినాడలో ప్రారంభించారు..ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. సుగుణ రెడ్డి. మాట్లాడుతూ ఏపీ లోకల్ టీవీ,కేబుల్ టీవీ లతోపాటు డిజిటల్ నెట్వర్క్ ను ఆండ్రాయిడ్ మొబైల్ ద్వారా ప్రారంభించడం అభినందనీయమని. ఛానల్ డెవలప్మెంట్ కి కృషి చేస్తున్న సీఈఓ అప్పలరాజును ఆమె అభినందించారు. ఏపీ లోకల్ టీవీ తో పాటు. ఇతర భాషల్లో ఉన్న సుమారు 500 ఫ్రీ టు ఎయిర్ చానల్స్ ను మొబైల్ ద్వారా వినియోగదారులకు అందించడం చాలా సంతోషకరమన్నారు . అదేవిధంగా బిసి ఎన్,ఒటిటీ ఆల్ ఛానల్స్ లో కూడా ఏపీ లోకల్ టీవీ ఉచితంగా గూగుల్ క్రోమ్ ద్వారా అందుబాటులో ఉందని. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలకి డిజిటల్ చానల్స్ సేవలను మొబైల్ ద్వారా అందిస్తున్న అప్పలరాజు కు డాక్టర్.సుగుణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## వీరవల్లి వాణి విద్యానికేతన్ విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఎంఈఓ




**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 24(వార్తాప్రభ)**2025 ఎస్ఎస్‌సి పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన వాణి విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులను మండల విద్యాధికారి (ఎంఈఓ) హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మా విద్యార్థులు మండలంలో మొదటి మరియు రెండవ ర్యాంకులు సాధించడంతో మా పాఠశాల మరియు సమాజానికి గర్వకారణంగా నిలిచారు. విద్యార్థుల కృషిని, శ్రమను, మరియు వారిని అత్యుత్తమంగా మారుస్తున్న మా బోధన సిబ్బందికి ఎంఈఓ ప్రశంసలు తెలిపారు.ఈ గౌరవం వాణి విద్యా నికేతన్ యొక్క విద్యా స్థాయికి మరియు ప్రతిభకు నిదర్శనం. మా టాపర్లకు అభినందనలు మరియు వారి భవిష్యత్తు మెరుగ్గా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం.

## వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ



**అమలాపురం ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)** పదోతరగతి ఫలితాల్లో అమలాపురం శ్రీవాగ్దేవి స్కూల్ విజయదుందిబి మోగించి 596 మార్కులతో పిచ్చిక నాగసాయి జ్ఞానేశ్వరి నిలిచింది.శ్రీవాగ్దేవి స్కూల్లో పదో తరగతి చదువుతున్న పిచ్చిక జాహ్నవి నాగ సాయి గణేశ్వరి కి ఎమ్మెల్యే ఆనందరావు ఎంపీ హరీష్ మాధూర్ లు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి స్కూల్ డైరెక్టర్ పరసా బుజ్జి,ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## పోసినవారిపాలెం లో పంచాయతీరాజ్ దినోత్సవం



పెదన **ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)** పెదన నియోజకవర్గం లోని గూడూరు మండలం పోసినవారిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నాడు పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ అంబేద్కర్ చిత్రపటాలకు సర్పంచి పిండి రమాదేవి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## ముగిసిన గ్రామసభ



**విస్సన్నపేట ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు అధ్యక్షతన గ్రామసభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, ఈవో స్వాతి వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు ఎస్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# “హాస్పిటల్స్ కు ఫైర్ నిబంధనలను సవరించండి

### -ఫైర్ డిజికి ఐఎంఏ విజ్ఞప్తి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్లినిక్స్, చిన్న, మధ్య తరహా ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ విషయంలో ఫైర్ ఎన్ఓసీ చాలా సమస్యగా ఉందని, ఫైర్ నిబంధనలను కొన్ని సవరించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర శాఖ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ ను కోరింది. విజయవాడలోని ఫైర్ సర్వీసెస్ కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ జి నందకిషోర్ సారథ్యంలో మాదిరెడ్డి ప్రతాప్ కు వినతి పత్రం అందజేసింది. అంతేకాక “నేషనల్ ఫైర్ సేఫ్టీ వీక్ “సందర్భంగా ఐఎంఏ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వైద్యులకు జూమ్ మీటింగ్ కూడా నిర్వహించింది .ఈ మీటింగ్ లో వైద్యులు ఎన్వోసీ విషయంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను మాదిరెడ్డి ప్రతాప్ దృష్టికి తీసుకువచ్చారు . వైద్యులు చెప్పిన అనేక సమస్యల కు, సందేహాలకు, అనుమానాలను మాదిరెడ్డి ప్రతాప్ నివృత్తి చేశారు .ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. నందకిషోర్ ,ఐఎంఏ ఫైర్ సేఫ్టీ కమిటీ చైర్మన్ డాక్టర్ సి శ్రీనివాస రాజు, ఫైర్ ఎన్ఓసి విషయంలో ఎదురవుతున్న సమస్యలను డీజి దృష్టికి తీసుకువెళ్లారు. క్లినిక్స్,చిన్న ,మధ్య తరహా ఆసుపత్రిలో కూడా భారీ అగ్నిమాపక పరికరాలు అమర్చుకోవాలనడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. వీటివల్ల ఆర్థిక భారం తప్ప ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. డీజి ఫైర్ సర్వీసెస్ ,మాదిరెడ్డి ప్రతాప్ మాట్లాడుతూ తాను కూడా చాలా విషయాలలో మీతో ఏకీభవిస్తున్నానన్నారు. అయితే నేడు అగ్ని ప్రమాదాలు ఎక్కువగా ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ వల్లనే జరుగుతున్నాయని ,అందువల్ల విద్యుత్తు లోడ్ ,వాడే వైర్స్ విషయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాల్సిందే అన్నారు. అదేవిధంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు లోపలి పొగ బయటకు పోయే ఏర్పాట్లు కూడా తప్పనిసరిగా ఉండాలన్నారు .బిల్డింగులకు క్యారిడార్స్ ఉంటే లోపల వారు బయటకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వైద్యులు ఫైర్ ఎన్ ఓ సి విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తప్పక కృషి చేస్తానన్నారు . అనంతరం వైద్యులు తగిన జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలను పూర్తిగా నిరోధిస్తామని ఆయన సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు.డి జి ని కలిసిన వారిలో ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మోటూరు సుభాష్ చంద్రబోస్ , ఐఎంఏజాతీయ యాక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ పి. ఫణి ధర్, కోశాధికారి డాక్టర్ టి. కార్తీక్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి. సేవకుమార్, డాక్టర్ డి .అమరలింగేశ్వర రావు తదితరులు ఉన్నారు .

## ఎన్.టి.ఆర్. జిల్లా నగరంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్న యాంటీ నార్కోటిక్ మరియు ఈగల్ టీం బృందాలు...

- అనుమానితులకు ప్రత్యేక కౌన్సిలింగ్
- పోలీసుల అదుపులో 40 మంది అసాంఘిక శక్తులు




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్.టి.ఆర్.జిల్లానందు శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల ను పోలీసులు వెంటాడుతున్నారు. సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఎ.సి.పి.లు ఎస్.కిరణ్ కుమార్ , శ్రీమతి కె.లతాకుమారి ల పర్యవేక్షణలో, పోలీస్ కమీషనరేట్ పరిధిలో యాంటీ నార్కోటిక్ మరియు ఈగల్ టీం లను ఏర్పాటు చేశారు.ఈ ప్రత్యేక బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీ నిర్వహించి చట్ట వ్యతిరేకంగా మద్యం, గంజాయి మరియు ఇతర వస్తువులను రవాణా నియంత్రించడం, అనుమానిత ప్రదేశములపై నిఘా పటిష్టం చేయడంతోపాటు విరివిగా ఆయా ప్రదేశాలను తనిఖీ చేయడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిని అదుపులోకి తీసుకోవడంతో వారికి మత్తు పధార్థాలను సేవించడం వలన కలిగే అనార్థాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. మాదకద్రవ్యాలను ఉపయోగించడం వలన కలిగే అనర్థాలపై స్కూల్స్, కళాశాలల మరియు పబ్లిక్ ప్రదేశాలలో యువతకు పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి యాంటీ నార్కోటిక్ మరియు ఈగల్ టీం బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించి 45 మంది అనుమానిత వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఓపెన్ ప్రదేశాలలో మద్యం సేవించిన 40 మందిని అదుపులోనికి తీసుకుని తగు చర్య నిమిత్తం వారిని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి అప్పగించారు. అదే విధంగా లేడీస్ హాస్టల్స్ సమీపంలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు.

# ఈ నెల 27 న బెజవాడ లో జరిగే మహార్యాలీ జయప్రదం చెయ్యండి

### రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకుడు వాకా వెంకటేశ్వరరావుగౌడ్ పిలుపు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వెనకబడిన వర్గాలకు అభ్యున్నతికి అలుపెరగని పోరాటం చేస్తున్న అన్న గౌడజాతి ముద్దుబిడ్డ బి సి నాయకులు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు భావితరాలకు మరియు యువతకూ ఆదర్శప్రాయుడు. అలాంటి వారు ఈ నెల 27 న తలపెట్టిన బెజవాడలో మహా ర్యాలీ జయప్రదం చేయాలని రాష్ట్ర కల్లు గీత సంఘం సీనియర్ నాయకుడు వాకా వెంకటేశ్వరరావుగౌడ్ గురువారం ఓ ప్రకటన లో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో విపత్తుల పరిణామాల నేపథ్యంలో అవసరాల దృష్ట్యా నిత్యం ప్రజాసమస్యలపై అంకితభావంతో పనిచేస్తున్న నాయుకులను గుర్తించి వారికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకుందాం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెనకబడిన వర్గాలకు చెందిన కులసంఘాల నాయకులు మరియు ఉమ్మడి కృష్ణ జిల్లాలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులకు ప్రజలందరికీ ఆయన ఈ ర్యాలీ కి తరలి రావాలని యువతకి విజ్ఞప్తి చేస్తున్నారు. విజయవాడలో 27 తారీకున ఉదయం 10-00 గంటలకు బందరురోడ్డు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు బీసీలకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కొరకు “మహార్యాలీ” నిర్వహించటం జరుగుతుంది .ఈ ర్యాలీలో తమ వంతు బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం సీనియర్ నాయకుడు వాకా వెంకటేశ్వరావుగౌడ్ పిలుపునిచ్చారు.

# రామచంద్రపురంలో ఈనెల 26, 27 తేదీల్లో జాబ్ మేళాలు

### నిరుద్యోగాన్ని రూపుమాపే దిశగా మంత్రి సుభాష్ ప్రణాళిక



**రామచంద్రపురం, ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)**నిరుద్యోగ నిర్మూలన కోసం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27 తేదీల్లో రామచంద్రపురంలోని కెవిఆర్ హాస్పిటల్ వద్ద ఉన్న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్టు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేసేందుకు వారం వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న అమర్ రాజా కంపెనీ చిత్తూరులో పని చేసే విధంగా టెన్త్, ఇంటర్, ఐటిఐ లలో పాస్ / ఫెయిల్ అయిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు ఉన్న అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరు కావాలని అని తెలిపారు. అభ్యర్థుల అర్హతను బట్టి 12- 24 నెలల శిక్షణ కాలంలో రూ.12,500 వేలు నుంచి 15 వేలు స్టైపండ్ తో శిక్షణ, శిక్షణానంతరం రూ.22 వేలు (సీటీసీ జీతం) ఉచిత భోజన వసతి కల్పిస్తారని తెలిపారు. అలాగే ఈనెల 27న హీరో మోటార్స్ కంపెనీ శ్రీ సిటీ, తడ గ్రామం, తిరుపతి జిల్లాలో ఆపరేటర్ గా పనిచేయుటకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ చదువుకుని, 18 నుంచి 27 ఏళ్ల లోపు వయసు ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. ఎన్నికైన అభ్యర్థులకు రూ.20 నుంచి 22 వేలు జీతం ఉంటుందని,వీరికి కూడా రవాణా,భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తారన్నారు. మరిన్ని వివరాలు కోసం సెల్ నెంబర్: 95154 81671 లో సంప్రదించాలని కోరారు.

## బ్యాంకుల పర్యవేక్షణలో రుణాల దరఖాస్తులు



**విస్సన్నపేట ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలో బీసీ కార్పొరేషన్ పరిధిలో కోటి 80 లక్షల రూపాయలు రుణాలకు సంబంధించి రుణం పొందే దరఖాస్తులను ఎలిజిబిలిటీ కొరకు బ్యాంకులకు పంపినట్లు ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. క్రెడిట్ స్కోర్, గతంలో తీసుకున్న లోన్ లు పెండింగ్ ఉన్న లేదా ఆ కుటుంబంలో ప్రభుత్వపరంగా కార్పొరేషన్ రుణం పొందిన వారు ఉన్న తదితర అంశాలను బ్యాంకర్లు పరిశీలిస్తారన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను గురువు ల దగ్గర నేర్చుకోవాలి.

● మయూరి శ్యామ్ యాదవ్



**గూడూరు, ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుపతి జిల్లా, గూడూరు శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల నందు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ షరీనా , రోటరీ క్లబ్ అధ్యక్షుడు బండి శ్రీధర్ రెడ్డి, పాఠశాల కార్యదర్శి డాక్టర్ బండి శ్యామ్ సుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్)లు పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను గురువుల దగ్గర నుంచి నేర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు సోమనాథ్ , ఉపాధ్యక్షులు మురళి నాయుడు, సహకార దర్శి అశోక్ కుమార్ , సమితి అధ్యక్షులు చిప్పల రమణయ్య , ఆడిటర్ రామ్మోహన్ , వాకాటి రామ్మోహన్ , లలిత , ,ప్రధానాచార్యులు రంగనాయకులు మరియు ఉపాధ్యాయులు, పోషకులు ,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## పహల్గామ్‌లో ఉగ్రవాదుల మారణకాండ...

### అమరుల కుటుంబాలకు మిల్క్ యూనియన్ సిబ్బంది సంఘీభావం



పెదన **ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)**జమ్మూ , కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో రెండురోజుల క్రితం జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిపై కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు యాజమాన్యం తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ఈ విషాద సంఘటనలో 28 మంది అమాయక పౌరులు ఉగ్రవాదుల చేతిలో మరణించిన సంగతి తెలిసిందే. ఇటువంటి క్రూరమైన అమానవీయ చర్యలు మానవాళిపై మచ్చ అని గుడ్లవల్లేరు మిల్క్ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ తోట సత్యనారాయణ అన్నారు. చిల్లింగ్ సెంటర్ వద్ద గురువారం నాడు మేనేజర్ తో పాటు సిబ్బంది కూడా బాధితులకు సంఘీభావం తెలిపారు. ఈ అర్థరహిత హింసను ఖండించడానికి చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆదేశాలు ప్రకారం సిబ్బంది అందరితో కలసి శాంతియుత సమావేశాన్ని నిర్వహించి అమరుల కుటుంబాలకు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల శీతలీకరణ కేంద్రం సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## శాసనసభ్యులు కాగిత ను సన్మానించిన పోలవరం గ్రామస్తులు



పెదన **ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)** పెదన నియోజకవర్గం లోని గూడూరు మండలం పోలవరం గ్రామంలో ఉన్న అప్పర్ ప్రైమరీ స్కూల్ ని హై స్కూల్ గా ఉన్నతీకరించిన సందర్భంగా నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ని గురువారం నాడు ఘనంగా సత్కరించారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేను గ్రామ పెద్దలు అభినందించారు. పోలవరం మాజీ సర్పంచ్ కారుపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బృందం సభ్యులు బల్ల సాయి మల్లేశ్వరరావు గ్రామంలో ఉన్న పార్టీ నాయకులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాణి విద్యానికేత విద్యార్థులను అభినందించిన గ్రామ ప్రముఖులు



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 24(వార్తాప్రభ)** వీరవల్లి గ్రామ ప్రముఖులు లంకా సురేంద్ర మోహన్ బెనర్జీ, పిల్లా అనిత, పిల్లా రామారావు , గుండపనేని ఉమా వరప్రసాద్, మరియు లంకా అజయ్, సమిష్టిగా ఒక ప్రత్యేకమైన అభినందన సభను నిర్వహించారు. ఈ సభలో వాణి విద్యానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందిగం రవికుమార్ ని మరియు మండల స్థాయిలో మొదటి మరియు రెండవ స్థానాలు సాధించిన ప్రతిభావంతులైన వాణి విద్యానికేతన్ విద్యార్థులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రముఖులు, రవికుమార్ నిబద్ధతను మరియు పాఠశాల ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. విద్యార్థులను సరైన దారిలో నడిపిస్తూ వారిని ఈ స్థాయికి చేర్చడంలో వారి పాత్రను కొనియాడారు. వాణి విద్యానికేతన్ విద్యార్థులు సాధించిన ఈ విజయం మండలానికి గర్వకారణంగా ఉందని వారు తెలిపారు.విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 24( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయం లో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోస్సవం ఘనంగా నిర్వహించడమైనది,పంచాయితీరాజ్ 73 వ రాజ్యాంగ సవరణ 1993,ఏప్రియల్ 24 వ తేదీన జరిగి నేటికి 32 సంవత్సరాలు అయినది ప్రతి సంవత్సరం ఇదే రోజున జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ%శీ% జాతీయ స్థాయి నుండి పంచాయితీ స్థాయి వరకు కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుంది, పంచాయితీ రాజ్ లో భాగమైన స్థానిక సంస్థలు, గ్రామ పంచాయితీలు, మండల పరిషత్ లు, జిల్లాపరిషత్ ల యొక్క కార్యక్రమాల గురించి వివరించడమైనది ఈ కార్యక్రమం లో ఎంపిపి మార్కపూడి గాంధీ , వైస్ ఎంపీపీ గుంటుపల్లి శ్రీనివాసరావు (వాసు ) జడ్పీటీసీ వూట్ల నాగమణి,ఎం పీ డి ఓ, శ్రీను,ఏ ఓ. సిద్ధారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, ఈ ఓ ఆర్ డి,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యస్.యస్.సి ఫలితాల్లో శ్రీచైతన్య పాఠశాల విజయభేరి.



**పెనుగంచిప్రోలు ఏప్రిల్ 24 (వార్త ప్రభ )** పదవతరగతి –పరీక్ష ఫలితాల్లో పెనుగంచిప్రోలు శ్రీచైతన్య స్కూల్ విద్యార్థిని కనపర్తి. వేదామృత 593 మార్కులతో పెనుగంచిప్రోలు మండలంలో ప్రథమస్థానంలో నిలిచింది. దైద క్రాంతికిరణ్ 584 మార్కులతో స్కూల్ ద్వితీయ స్థానం, మద్దాల గోకుల్ ప్రణవ్ 581 మార్కులతో తృతీయ స్థానం సంపాదించాడు. ర్యాంకు లు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను పెనుగంచిప్రోలు మండల ఎంఈఓ రవీంద్ర నాయక్ సన్మానించారు. స్కూల్ మేనేజ్మెంట్ మరియు ఏ.జియం మురళీకృష్ణ, ఆర్.ఐ వినోద్, కోఆర్డినేటర్ సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, డీన్ కౌసల్యదేవి, టెన్త్ ఇంచార్జి కోటి మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందించారు .

# విశ్రాంత సీఈవోపై మోసం కేసు

**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 24( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని తోటచర్ల సహకార సంఘం విశ్రాంత సీఈవో గుమ్మడెల్లి వెంకటేశ్వరరావుపై బుధవారం చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై అర్జున్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గతంలో తోటచర్ల సహకారం సంఘం సీఈవోగా పనిచేసిన గుమ్మడెల్లి వెంకటేశ్వరరావు సంఘంతో తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాలు నమోదు చేసి ఎక్కువ కాలం సర్వీసులో కొనసాగినట్లు సహకార శాఖ డివిజనల్ కోపరేటివ్ అధికారి పి. కిరణ్ కుమార్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక, హైస్కూల్ స్థాయిలో రెండు రకాల తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాలు నమోదై నట్లు డిపార్టుమెంట్ అధికారులు గుర్తించారు. అయితే గత ఏడాది జూన్లో ఉద్యోగ విరమణ చేసిన వెంకటేశ్వరరావుపై ఆయన సోద రుడే సహకార శాఖకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా శాఖ పరమైన విచారణ చేసిన అధికారులు వెంకటేశ్వరరావు చేసిన మోసాన్ని గుర్తించి పెనుగంచిప్రోలు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# 10 కిలోల గంజాయి స్వాధీనం..!

**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 24( వార్త ప్రభ)** విజయవాడ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం పెనుగంచిప్రోలులోని పలుచోట్ల సోదాలు చేశారు. ఒకరినీ అదుపులోకి తీసుకొని అతని నుంచి సుమారు 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. గంజాయి అక్రమ రవాణాపై నిఘా పెంచిన పోలీసులు విజయవాడలో విస్తృతంగా సోదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల కిందట విజయ వాడలో ఓ అనుమానితుడిని పట్టుకొని విచారించగా కొంత సమాచారం తెలిసింది. ఆ మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు పెనుగంచి ప్రోలు వచ్చి.. తిరుపతమ్మ ఆలయ ప్రాంతంలోని పలు ఇళ్లల్లో సోదాలు చేశారు. అక్కడ ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారించారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు తిరుపతమ్మ ఆలయానికి దిగువన మునేరు మధ్యలో జనసంచారం లేని మామిడి తోటలో దట్టమైన చెట్లల్లో గంజాయితో ఉన్న బ్యాగ్ ను పోలీసులు స్వాధీనం చేసుకొని విజయవాడకు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది...

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్**



**మచిలీపట్నం :ఏప్రిల్ 24( వార్త ప్రభ)** మచిలీపట్నం మండలం కానూరు గ్రామ సచివాలయం నందు పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గ్రోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభ లో గ్రామ పెద్దలు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1992లో భారత రాజ్యాంగం 73వ చట్ట సవరణ జరిగిందని . ఈ సవరణ ద్వారా గ్రామ, జిల్లా స్థాయిలలో గ్రామ పంచాయతీల ద్వారా పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏర్పడిందని. ఆ సవరణ 1993, ఏప్రిల్ 24 నుండి అమలులోకి వచ్చిందని అన్నారు .భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 2010, ఏప్రిల్ 24న తొలిసారిగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ప్రారంభించారని అయన అన్నారు. అలాగే గ్రామ సభ నందు సముద్ర మత్స్య వేట నిషేధ భృతి సంబంధించి కానూరు పంచాయితీ నందు 434 మందికి వచ్చే 26 వ తేదీన ప్రతి ఒక్క లబ్ధిదారులకు 20 వెల రూపాయిలు అకౌంట్ నందు ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఈ గ్రామ సభ లో జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర రావు , బొలిశెట్టి నాని, గోపు వెంకటరమణ , చెక్క ఏడుకొండలు ,జొన్నల వెంకటేశ్వర రావు , గణపబత్తుల సత్యనారాయణ, బుక్ కీపర్లు , శ్రీదేవి , ఆశ వర్కర్స్ , అంగన్వాడీ కార్యకర్తలు , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# కాకినాడకు డాక్టర్ పాల్ దినకరన్ రాక

**మే 9వ తేదీ నుండి11వరకు శాంతి ప్రార్థనా పండుగలు పోస్టర్ ఆవిష్కరణ క్రైస్తవ నాయకులు**



కాకినాడ : **ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)**లూక్ మెమోరియల్ పీస్ టెంపుల్ ఆధ్వర్యంలో మే 9,10,11 తేదీలలో కాకినాడ మెక్లారిన్ హై స్కూల్ గ్రౌండ్ లో "శాంతి ప్రార్థనా పండుగలు"జరుగుతున్నాయని బిషప్ యెల్చూరి విద్యాసాగర్ అందరినీ ఆహ్వానించారు.గురువారం కాకినాడ న్యూ లైఫ్ క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్లో రెవ. డాక్టర్.యెల్చూరి పాపారావు అధ్యక్షతన "శాంతి ప్రార్థనా పండుగలు "పోస్టర్ ఆవిష్కరణ సభ జరిగింది.ఈ సందర్భంగా స్టేట్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బిషప్ ప్రతాప్ సిన్హా,మిషన్ టు ది నేషన్ డైరెక్టర్ బిషప్ ఏల్చూరి పాపారావు, సిటిసి డైరెక్టర్ బిసప్ విలియమ్స్,సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రెవ.మూర్తి రాజు పాత్రికేయులతో మాట్లాడుతూ మెక్లారిన్ గ్రౌండ్స్ లో మూడు రోజులు నిర్వహించనున్న శాంతి ప్రార్థన మహోత్సవాలకు ముఖ్య అతిథిగా కారుణ్య డీమ్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ పాల్ దినకరన్ తో పాటు వారి కుటుంబ సభ్యులు హాజరవుతారన్నారు. ఎంతో మంది ఆయన ప్రసంగాలతో దేవుని రక్షణ పొందారని, లక్షలమంది జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ఆయన ప్రసంగాలు ఉంటాయన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల నుంచి పాస్టర్లు,యూత్ సభ్యులు అధిక సంఖ్యలో తరలి వచ్చి దైవాశీర్వాదాలు పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు బిషప్ జోసెఫ్ బెన్నీ ,రాజమండ్రి పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ.టాటా విక్టర్,ఏఐసిసి జనరల్ సెక్రెటరీ రెవ.స్టీఫెన్ ఆనంద్,బిషప్ విలియమ్స్,సీనియర్ పాస్టర్ రెవ.జాన్ బెంజ్,జిల్లా పాస్టర్ ఫెలోషిప్ జనరల్ సెక్రెటరీ రెవ. శీరం ఐజాక్,నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు మోసా అబ్రహాం, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్,మిస్పా విజయ్ కుమార్, రెవ.మోజెస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నున్న హైస్కూల్ టెన్త్ టాపర్లకుపవర్గ్రిడ్ సీనియర్ జీఎం నాగ మోహనరావు సత్కారం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను పవర్గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీనియర్ జనరల్ మేనేజర్ (సీనియర్ జీఎం) కె నాగమోహనరావు ఘనంగా సత్కరించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పల్లపోతుల రాజేష్, 591 మార్కులు సాధించి పాఠశాలలోనూ, విజయవాడ రూరల్ మండలం, గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో టాపర్గా నిలవడమే కాకుండా ఉమ్మడి కృష్ణాజిల్లాలో మూడోస్థానంలో నిలిచాడు. అలాగే జీ ప్రణతి 578 మార్కులతో, కె కారుణ్య 576 మార్కులతో పాఠశాలలో ద్వితీయ, తృతీయస్థానాలలో నిలిచారు. ఈ సందర్భంగా పవర్గ్రిడ్ సీనియర్ జీఎం నాగ మోహనరావు జడ్పీ హైస్కూల్ను గురువారం సందర్శించి ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు అభినందనలు తెలిపి సత్కరించారు. అనంతరం భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవడంపై ఆయన పలు సూచనలు చేశారు. త్వరలో డైమండ్ జూబిలీ ఉత్సవాలను జరుపుకోనున్న హైస్కూల్ 60 ఏళ్లలో పదో తరగతిలో 600 మార్కులకు 591 మార్కులు సాధించి రికార్డు సృష్టించడం హర్షణీయమన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించేలా విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్ రెడ్డి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాసరెడ్డి, విద్యాశాఖ నున్న కాంప్లెక్స్ సభ్యుడు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధి నరెడ్ల సత్యనారాయణ రెడ్డి, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ గడ్డం కుమార్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కళా రాజు, బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు దాడులకు ఖండిస్తూ జనసేన పార్టీ నిరసన కార్యక్రమం.

**పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వి ఎమ్ రంగా (సితార)సెంటర్లో నిరసన ప్రదర్శనలు**




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జమ్మూ కాశ్మీర్ లో 'పహల్గాం ప్రాంతం ఉగ్రదాడి దుర్మార్గమైన చర్య కు సంతాపం దినాలు గా మూడు రోజులు పాటు జనసేన పార్టీ ప్రకటించింది. జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్కళ్యాణ్ ఆదేశాలమేరకు రాష్ట్ర కార్యదర్శి, తూర్పు నియోజకవర్గ ఇంచార్జి, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గల సమన్వయకర్త, అమ్మిశెట్టి వాసు సూచనలతో కృష్ణ,పెన్నా రిజనల్ మహిళా కో ఆర్డినేటర్ శ్రీమతి మల్లెపు విజయలక్ష్మి ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సితార సెంటర్ లో గురువారం ఉదయం నిరసన చేపట్టారు. పహాల్గం ఉగ్రవాదులు దాడిలో 28 మంది ని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తూ నిరసన ను తెలియజేసింది.ఈ కార్యక్రమం కు పశ్చిమ నియోజకవర్గం ముఖ్య నాయకులు, లింగం శివ ప్రసాద్ ,కొప్పిరెడ్డి ఎస్ ఎన్ మూర్తి , ఎమ్ ఆర్ కే, స్టాలిన్,మైలవరపు కొండలరావు ,పెటేటి నాంచారయ్య ,కార్పొరేటర్ మహాదేవ్ అప్పాజీ , నల్లబెల్లి కనక ,శనివారపు శివ , రెడ్డిపల్లి గంగాధర్ ,రెడ్డి పల్లి అనిత ,బొమ్ము గోవింద్ లక్ష్మి ,ఏలూరు శరత్ , బాధర్ల శివ ,సోంపక చిన్న బాబు , పల్లాంటి అది , మలపరెడ్డి అప్పారావు ,బగ్గం దుర్గాప్రసాద్ ,బ్లోపల్లి కోటి ,నారంశెట్టి కూర్మారావు ,ఆకుల రవి శంకర్,ఉమ్మడిశెట్టి కృష్ణ ,భావిశెట్టి శ్రీనివాస్ , బత్తుల వెంకటేష్ గారు మరియు,డివిజన్ సమన్వయ కర్తలు, జనసేనపార్టీ వీరామహిళలు, జనసేన పార్టీ దార్మిక మండలి సభ్యులు, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి చూసి ఓర్వలేక పాకిస్తాన్ ఈ దాడిని ప్రోత్సహించింది

**విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మిల్క్ ప్రాజెక్ట్ లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా మానవహారం**




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశ ప్రజలందరూ ఐక్యంగా వుండటం, దేశాభివృద్ధి చూసి ఓర్వలేక ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పక్కదేశమైన పాకిస్తాన్ సహకారంతో పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై దాడికి పాల్పడ్డారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ (విజయ) చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం మిల్క్ ఫ్యాక్టరీలో పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై జరిపిన దాడిని ఖండిస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మానవహారం నిర్వహించారు. ఈ మానవహారం కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొని ఉగ్రవాదుల దాడిని ఖండించారు. ఉగ్రవాదం నశించాలి,దోషులను శిక్షించాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ఆధ్వర్యంలోనే ఈ దాడి జరిగిందని భారతదేశం గట్టిగా విశ్వసిస్తుందన్నారు. ఈ ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం దేశ ప్రజలందర్నీ కలిచివేసిందన్నారు. కులమతాలకు అతీతంగా దేశ ప్రజలందరితో పాటు కాశ్మీర్ ప్రాంత ప్రజలు కూడా శాంతినే కోరుకుంటూ ఈ దాడిని ఖండించారని తెలిపారు. ఇలాంటి దాడుల చేసి దేశ ప్రజల ఐక్యతను విచ్ఛనం చేయలేరని తెలిపారు. సైనిక దుస్తుల్లో వచ్చి ఇలాంటి దాడులకి పాల్పడిన దోషులను త్వరలోనే పట్టుకుని కేంద్రం ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం భద్రత పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఉగ్రవాదుల దాడుల మృతి చెందిన మృతుల కుటుంబాలకు దేశ ప్రజలందరూ అండగా వుంటారని తెలిపారు. ఈ ఉగ్రవాదుల దాడిలో గాయపడిన వారికి సానుభూతి తెలుపుతూ, మృతి చెందిన వారికి సంతాపం తెలియపర్చారు. మృతి చెందిన వారిపవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అనంతరం కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ (విజయ) చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ .కాశ్మీర్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించేలా దాడికి తెగబడిన ఉగ్రవాదుల పట్ల కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించబోదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఫతావుల్లాహ్, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆషా, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, పశ్చిమనియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, పశ్చిమ నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు నమ్మిభాను ప్రకాష్, రాష్ట్ర బిసి సెల్ నాయకులు గుర్రం కొండ, క్లస్టర్ ఇన్చార్జ్ లు యేదుపాటిరామయ్య, సుఖాసి కిరణ్, భవానీ ప్రసాద్, సుబ్బారెడ్డి, లోకేష్, డివిజన్ అధ్యక్షులు నాగోతిరామారావు,గంగాధర్ రెడ్డి, బుదాల నందకుమారి, పీతాని పద్మ,చిన్న సుబ్బయ్య, ఈశ్వర్, రేగళ్ల లక్ష్మణరావు, ముదిరాజు శివాజీ, కునికికొండయ్య,సలీమ్, టిడిపి నాయకులు శివశర్మ, తిరుమలేషు,గంగవరపు మురళీ, ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర్ బాబుతో పాటు మిల్క్ ఫ్యాక్టరీ బోర్డ్ మెంబర్స్ , ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

# పహల్గాంలో ఉగ్రదాడి ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది...

**చిత్తూరు, ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి):** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ప్రాంతంలో ట్రెక్కింగ్లో ఉన్న పర్యాటకులపై ఉగ్రమూకలు దాడి చేసిన ఘటన కాశ్మీర్ నే గాక దేశాన్నే కుదిపేయడం పై గురువారం ఓ ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్య ఆయన ఖండించారు. ఈ దాడిలో 30 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తనను బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# రాయవరం లో అయ్యప్ప స్వామి మొదటి వార్షికోత్సవం



**పెడన ఏప్రిల్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)** నియోజకవర్గం లోని గూడూరు మండలం రాయవరం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్పస్వామి వారి మొదటి వార్షికోత్సవం గురువారం నాడు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ మహోత్సవంలో స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా శాసనసభ్యుడిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ ఎంపీపీ కాసగాని శ్రీను టీడీపీ ఎస్ సి సెల్ రాష్ట్ర కార్యదర్శి గోపి నాగబాబు బట్టు భవనారాయణ చిన్నం వెంకటేశ్వరరావు బాబు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మిస్ వరల్డ్ అందాల పోటీలకు ప్రజా సంఘాల వ్యతిరేక ఐక్య వేదిక....






**జవహర్ నగర్, ఏప్రిల్ 24:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోమిస్ వరల్డ్ అందాల పోటీలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు లక్ష్మీ బాయి,పుణ్యవతి అధ్యక్షత వహించగా.. వక్తలుగా చైతన్య మహిళా సంఘం జయ,అల్లూరి సావిత్రి,పీఓడబ్యు అధ్యక్షులు అనసూయ,స్వరూప,ఐద్వా యమ్. వినోద,విజయ లక్ష్మీ,గిరిజ,శారద,ఎన్ ఎఫ్ వి డబ్యు,డిఎస్ఎస్ యదిలక్ష్మీ,పి ఓ డబ్యుజిల్లా నాయకులు ఉమా,జయ,కనకక్క తదితరులు పాల్గొన్నారు.ఈ సదస్సును ఉద్దేశించి వీరు మాట్లాడుతూ72 వ మిస్ వరల్డ్ అందాల పోటీలు హైదరాబాద్ లో జరపడానికి నిర్ణయించడం ఈ రాష్ట్ర మహిళలకు ఎంత మాత్రం అంగీకారం కాదని,సామాన్య ప్రజానికానికి తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఎంత మాత్రం ఉపయోగ పడని ఈ అందాల పోటీలపై ప్రభుత్వం కోట్లరూపాయలను ఖర్చు చేయడం ప్రజాధనాన్ని దుర్వినియోగ పరచడమే అవుతుంది.అంగన్ వాడి టీచర్లకు,ఆశవర్కర్లు కు నెల జీతాలు ఇవ్వడానికి,పంటలు ఎండి పోయి గుండెలు మండుతున్న రైతులకు రైతుబందు,నష్ట పరిహారం ఇవ్వడానికి సర్కార్ బడులలో మంచినీళ్లు టాయిలెట్లు కల్పించలేని,అత్యాచారాలకు గురైన బాలికలకు మహిళలకు ఎక్స్ గ్రేషియా ఇవ్వడానికి ఖాజానలో డబ్బులు లేవని చెబుతున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం.కార్పొరేట్ కంపెనీల,సౌందర్య ఉత్పత్తి దారుల ప్రయోజనాలకు ఉపయోగపడే ఈ అందాల పోటీలను నిర్వహించడం సిగ్గు చేటని అన్నారు.మహిళల మనో భావాలను దెబ్బతీసే మహిళల ఆత్మగౌరవాన్ని భంగం కలిగించే అందాల పోటీలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# నాటుసారా సేవించొద్దు ....అమ్మొద్దు

**కొయ్యురులో నవోదయం 2.0 చైతన్య సదస్సు**




**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 24(వార్తాప్రభ)**ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ గన్నవరం పరిధిలోని బాపులపాడు మండలంలో గల కొయ్యూరు గ్రామంలో నవోదయం 2.0 లో భాగంగా విజయవాడ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యు. సుబ్బారావు ఆధ్వర్యంలో నాటు సారాయి నిర్మూలన మరియు నాటు సారాయి వలన కలిగే అనర్థాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. నాటు సారాయి సేవించడం, తయారు చేయడం, అమ్మటం, చట్ట ప్రకారం నేరమని వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొల్లి వీరవెంకట సత్యనారాయణ ,గ్రామ ప్రముఖులు కొల్లి లక్ష్మి నారాయణ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కొయ్యూరు గ్రామ విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి,ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు గన్నవరం ఎక్సైజ్ సిఐ డి.సురేఖ,ఎస్సై సి హెచ్ అల్లూరయ్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జనసేన పార్టీ మౌన దీక్ష

**మంగళగిరి, ఏప్రిల్ 24(వార్తాప్రభ)**పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, ఈ దుశ్చర్యలో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా జనసేన పార్టీ మౌన దీక్ష చేపట్టింది. ఇందులో భాగంగా ఈ రోజు ఉదయం నుంచి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మృతులకు నివాళులు అర్పించి మౌన దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎం.ఎస్.ఐ.డి.సి. చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ నేతలు కళ్యాణం శివ శ్రీనివాస్, మండలి రాజేష్, బేతపూడి విజయ శేఖర్, గంజి చిరంజీవి, రావి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188